జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం | 14 | జూలై | 2025 | పేజీలు: 09

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

# బోనాల పండుగ 2

శంషాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

అమ్మవారి దేవాలయాలలో బోనాల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





## ఉజ్జయిని మహంకాళికి పట్టు వస్త్రాలు

# సమర్పించిన సీఎం

### బోనం సమర్పించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ

### జాతరకు పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తులు



**సికింద్రాబాద్/తిరుమలగిరి జూలై 13 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోనే లక్షల మంది భక్తులు హాజరై వైభవోపేతంగా నిర్వహించుకునే ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ లు హాజరయ్యారు.సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆయన కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారకి శాస్త్రోక్తంగా పట్టు వస్త్రాలు సమర్పించారు.అదేవిధంగా ముఖ్య ఘట్టం అయిన బోనం సమర్పన అమ్మవారికి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముఖ్యమంత్రి కి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.అదేవిదంగా రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎంపి అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే లు దానం నాగేందర్, శ్రీగణేశ్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్,కమిషనర్ వెంకటరావులు ముఖ్యమంత్రి కి ఘనంగా స్వాగతం ..మిగతా 2లో

## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి

# పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని





**తిరుమలగిరి జూలై13(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిని తలపించేలా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో జరుగుతున్న ఆషాడ బోనాల ఉత్సవాలకు మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆయన సికింద్రాబాద్ లోని శ్రీఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆయనకు ఆలయ పండితులు ..మిగతా 2లో



## ప్రజలకు పోచమ్మ తల్లి

# ఆశీస్సులు ఉండాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

**చేవెళ్ల జూలై 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని చంద్రారెడ్డి నగర్ కాలనీ సాయి కృష్ణ కాలనీ టీచర్స్ కాలనీ లలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి ..మిగతా 2లో

## బోనాల వేడుకల్లో పాల్గొన్న

# ఎంపి ఈటల రాజేందర్



**తిరుమలగిరి జూలై 13 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ లోని కీస్ హైస్కూల్ లో ఆదివారం మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నిర్వహించిన బోనాల వేడుకలలో ఎంపి ఈటెల రాజేందర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపి బోనం ఎత్తి కార్పొరేటర్ కు అందజేసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ ఆషాడ మాస బోనాల పండుగ అని అన్నారు. ఆషాడమాసంలో ..మిగతా 2లో

## ఉజ్జయిని మహంకాళికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం



**మొదటి పేజీ తరువాయి...**

పలికారు.

**తొలిబోనం సమర్పించిన పొన్నం దంపతులు**

ఆదివారం తెల్లవారు జామున 4గంటలకు హైదరాబాద్ జిల్లా ఇంచార్జి,రాష్ట్ర రవాణా రోడ్డు శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దంపతులు,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ పిఎల్ శ్రీనివాస్,సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి కోట నీలిమ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆషాడ బోనాల వేడుకలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



**మొదటి పేజీ తరువాయి...**

పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఆలయ పరిసరాలలో కలియతిరుగుతు భక్తులను ఆప్యాయంగా పలకరించి ఏర్పాట్లపై ఎమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా భక్తులు ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబందిత అదికారులకు,నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్ లలో నిల్చున్న భక్తులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.అనంతరం సికింద్రాబాద్ లోని కీస్ హైస్కూల్ లో ఆదివారం మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నిర్వహించిన బోనాల వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.పూజల అనంతరం కార్పొరేటర్ దీపిక ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

**మొదటి పేజీ తరువాయి...**



అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో పూజిస్తే ప్రజలు ఎలాంటి అనారోగ్యాల బారిన పడరనే ప్రతీక ఉందని,అదేవిధంగా ప్రజలు సుఖసంతులతో వీరాజీల్లుతారని ఆకాంక్షించారు.పూజల అనంతరం కార్పొరేటర్ ఎంపి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

# బోనాల పండుగ

**శంషాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు**

**అమ్మవారి దేవాలయాలలో బోనాల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక బోనాల పండుగ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధుర నగర్, ఆర్బి నగర్, సిద్ధాంతి, పోచమ్మ బస్తి, వీకర్ సెక్షన్ కాలనీ, కాపుగడ్డ, బృందావన్ కాలనీ, హుడా కాలనీ, ఎయిర్పోర్ట్ కాలనీ, రాల్లగూడ, గొల్లపల్లిలలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. బోనాల పండుగ అంటేనే తెలంగాణ బ్రతకాన్నారు ఈ బోనాల పండుగకు ప్రభుత్వం తరఫున దేవాలయాల సుందరీకరణకు నిధులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసి ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఉదయాన్నే మహిళలు బోనాలను తయారుచేసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి వర్షాలు మంచిగా పడి, పంటలు సమృద్ధిగా పండి, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ప్రజలు జీవించేలా అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నాయకులు గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,నీరటి రాజు, రాచమల్ల సిద్దేశ్వర్, అనిల్ కుమార్, అజయ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ప్రవీణ్ గౌడ్, సంజయ్ యాదవ్, బొబ్బిలి కృష్ణ, ముద్ద మల్లారెడ్డి, దేవేందర్ రెడ్డి, పవన్ గౌడ్, శ్రీనివాస్, నరసింహ గౌడ్, మేకల వెంకటేష్, కుందేళ్ళ సిద్దులు, చక్రధర్ రెడ్డి, విట్టల్నాద్గౌడ్, భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్, జంగయ్య, మనోహర్ గౌడ్, కిట్టు, సంతోష్ రెడ్డి, మురళి యాదవ్, మెరుగు సురేష్, కర్ణాకర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తోట రాములు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోచమ్మ తల్లి

# ఆశీస్సులు ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

శాలువాతో సన్మానించారు. బోనాల సందర్భంగా మహిళలు బోనాలతో సందడి చేశారు. బోనాల ఊరేగింపుతో అమ్మవారి ఆలయాన్ని చేరుకొని మొక్కులు చెల్లించుకుని నైవేద్యాన్ని సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.





కాలనీలలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం చేవెళ్ల మండలం ఈర్ల పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గ్రామ దేవత పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ..అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దీవెన, ప్రజల సహకారంతో 15 ఏళ్ల నుంచి ఎమ్మెల్యేగా సేవలందిస్తున్నానన్నారు. ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాలు అంటేనే ఎంతో సందడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**

**శంషాబాద్, మైలార్దేవుపల్లిలో ఘనంగా బోనాల పండుగ వేడుకలలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి)** అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీలోని మధుర నగర్, ఆర్బి నగర్, కాపుగడ్డ, పోచమ్మ బస్తీ, మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మైలార్దేవుపల్లి విలేజ్,బాబుల్ రెడ్డి నగర్, లక్ష్మీగూడా లో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలలో భాగంగా అమ్మ వారి ప్రత్యేక పూజ చేసి, ఘటాల ఊరేగింపులో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్,నాయకులు కొలన్ ప్రదీప్ రెడ్డి, రాహుల్, కమలమ్మ, రాజి రెడ్డి, వంశి యాదవ్, సంతోష్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, దేవలయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, స్థానిక యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన కట్టమీద మైసమ్మ తల్లికి బోనాలు



**దౌల్తాబాద్ జులై, 13(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో కట్టమీద మైసమ్మ తల్లి అమ్మవారికి ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ ఉదయాన్నే ఇంటి ముందు కల్లాపి చల్లుకొని రకరకాల నైవేద్యాలతో అమ్మవారికి బోనపు కడవను ఎత్తుకొని ఆట పాటలతో ఊరేగింపుగా కుల మతాల భేదాలు లేకుండా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కట్టమీద మైసమ్మ తల్లికి ఒక ప్రత్యేకత ఉంది. గ్రామం మీదుగా ఎవరు వెళ్లిన మైసమ్మ తల్లి దేవాలయం పక్కనుండే వెళ్లాలి అలా వెళ్లే మార్గమధ్యంలో అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని వెళ్తే కచ్చితంగా ఆ పని నెరవేరుతుందని ఆ గ్రామస్తుల అపారమైన నమ్మకం. అందుకనే ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో గత నాలుగు సంవత్సరాలుగా బోనాల పండుగ గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తూనారు.

## ఘనంగా బోనాల సంబురాలు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 13 (ప్రజాజ్యోతి):** ఆషాఢ మాసం అమ్మవారి బోనాల సంబురాలు అంబరాన్నంటాయి.శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణం, బోనాల ఉత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మెయిన్ రోడ్డు వద్ద గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వెదజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.బోనాల పండుగను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, డాకయ్య గౌడ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,కే ఎన్ రాములు, శ్రీకాంత్ దేవులపల్లి, తంబి, సైదులుయాదవ్, మహేందర్,దినేష్, ప్రభాకర్, సురేష్, సలీం, సాయి,ఆదర్శ్ నగర్ ఎల్లమ్మ టెంపుల్ కమిటీ మెంబర్స్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

**యాలాల్ జూలై 13 ప్రజా జ్యోతి** కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంకా నరసింహులు అన్నారు. యాలాల మండల పరిధిలోని రాస్నంగ్రామంలో నేడు జరగబోయే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సద్వినియోగం చేయాలని కోరుతున్నామన్నారు. మండల పరిధిలోని ప్రజలందరూ చేసే విధానం చేసుకొని తమ కంటి సమస్యలు దూరం చేసుకోవాలని అన్నారు. ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు.

## ఎంపీటీసీగా అవకాశం కలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా,

**- కొత్తగొల్ల రమేష్ యాదవ్,**



**ధారూర్ జులై 13(ప్రజా జ్యోతి)** వచ్చే ఎంపీటీసీ ఎన్నికలలో గ్రామం నుండి అధికార పార్టీ నుండి నాగసముందర్ ఎంపీటీసీగా అవకాశం కలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని కొత్తగొల్ల రమేష్ యాదవ్,అన్నారు. స్వరాష్ట్రం తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2019,స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామంలో ఆరో వార్డు మెంబర్ గా గెలిచి ఎంతో అభివృద్ధి చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజకీయాలపై యువ నేత కొత్తగొల్ల రమేష్ కి మంచి అనుభవం ఉంది.మంచి విద్యావంతుడు ఎవరు పిలిచిన నేను ఉన్నానంటూ వెళ్లే మంచి మనస్తత్వం ఉన్న ఈ యువ నేతకు గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే తప్పకుండా ఎంపిటిసిగా పోటీ చేస్తానని తెలిపారు.

## మహాలక్ష్మి అంశ బొడ్రాయి పండగ

**నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామదేవతకు ప్రతినిధిగా భావిస్తారు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జులై 13 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శీతలంబ బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవం కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామంలో అరిష్టం ఏర్పడినప్పుడు, కలరా, మశూచి లాంటి వ్యాధులు ఆ ఊర్లోకి ప్రవేశించకుండా గ్రామస్థులు బొడ్రాయి ప్రతిష్ట చేస్తారని, దీనిని మహాలక్ష్మి అంశగా భావిస్తారని ఈ బొడ్రాయి ప్రతిష్టిస్తే ఆ గ్రామానికే చలువ చేకూరుస్తుందని అన్నారు. నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి ఆధ్యాత్మికకార్యక్రమాలకు గ్రామదేవతకు ప్రతినిధిగా భావిస్తారని, ఇది గ్రామానికి ధ్వజస్థంభం లాంటిదని, ఈ బొడ్రాయి ప్రతిష్టించే ఆ గ్రామంలోని ప్రజలకు శుభం చేకూరుతుందని పేర్కొన్నారు. అలాగే పెళ్లిళ్లు చేసుకుని వెళ్లి వేరే చోట ఉండే ఇంటి ఆడపడుచులందరినీ పిలిపిస్తారని ఆడపడుచుల ఆశీస్సులు గ్రామానికి కూడా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్ రెడ్డి, బందీగా బాలనరసింహ, ఆకుల నరేందర్, శేఖర్ గజానంద్, ఇమ్ము, రాము గౌడ్, గ్రామ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిరోజ్ గూడ లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

**కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్**



**కూకట్ పల్లి, జులై 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ బాలానగర్ డివిజన్ పరిధిలోగల ఫిరోజ్ గూడా లో ఆదివారం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, బందీగా బాలనరసింహ, శేఖర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# శంషాబాద్‌లోని ఓ హోటల్ పై పోలీసుల దాడులు

**హోటల్ యజమానితోపాటు 6 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్**

**వారి వద్ద నుండి 2 బైకులు,3,210 నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం**




**రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం రావడంతో శంషాబాద్ పోలీసులు ఒక్కసారిగా తాడు నిర్వహించి పేకాట రాయుళ్లని అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తొండుపల్లిలో చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి లో ఉన్న ఫైవ్ స్టార్ గ్రాండ్ హోటల్ లో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం రావడంతో శనివారం సాయంత్రం దాడులు నిర్వహించి హోటల్లో పేకాట ఆడుతున్న ఆరు మందితోపాటు ఓట్లు యజమానిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. పేకాటలో పట్టుబడ్డ నిందితులు తొడుపల్లికి చెందిన అంజయ్య%ౌ%ఊటుపల్లి కి చెందిన ప్రదీప్, కొండరాజు, జైపాల్, రాజు, నిఖిల్ కుమార్ తోపాటు ఫైవ్ స్టార్ గ్రాండ్ హోటల్ యజమాని తిరుపతిరావును అరెస్టు చేసి వారి వద్ద నుండి 3,210 నగదు తో పాటు రెండు బైకులు, ఆరు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయంలో

# ప్రధాన భాగం

**పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా**







**హైదరాబాద్, జూలై 13 (ప్రజా జ్యోతి) :** బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయంలో ప్రధాన భాగం అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. రవీంద్రభారతి ప్రధాన వేదికపై జై జవాన్ జై కిసాన్ జై కళాకార్ సంస్థ నిర్వహణలో గురు పూర్ణిమ మహోత్సవంతో పాటు బోనాలు సంబరాలు పాటలు నృత్యాలతో సందడి సందడిగా జరిపారు. నాట్య గురువులు దాసరి కృష్ణ ప్రియ, టి.స్వాతి, గోపి కృష్ణ నాయుడు, సుధా కామేశ్వరి, ఛాయా చంద్రిక, జయ లక్ష్మీ శైలజ తదితరుల శిష్య బృందం వంద మందికిపైగా తమ శాస్త్రీయ జానపద నృత్యాలతో వేదికను వూపేశారు. సంగీత గురువులు శ్రీవిద్య భాస్కరభట్ల, నవ్య, హనుమంత్ ప్రసాద్, సుధా కమల, నాగజ్యోతి, భువనేశ్వరి తదితరులు శిష్య బృందం వాగ్గేయ కారులు కీర్తనలతో పాటు బోనాలుజానపద గీతాలు పాడి శ్రోతలను హుషార్ చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోలేటి దామోదర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ కళలను ముందుకు తీసుకువెళ్ల వలసింది నేటి తరం వారే అన్నారు గురువులను గౌరవించటం తల్లి తండ్రులు తమ పిల్లలకు నేర్పాలని చెప్పారు. ప్రొఫెసర్ శోభా దేశపాండే, ప్రొఫెసర్ కాంత కుమారి, చకిలం సుధాకర్, జయ తీర్థ, లక్ష్మికిరణ్ తదితరులు పాల్గొనగా అధ్యక్షత వహించిన భారత్ వరల్డ్ రికార్డ్స్ స్థాపకుడు రమణారావు పాల్గొన్న కళాకారులకు ప్రశంస పత్రలు జ్ఞాపికలు బహుకరించారు. భారత్ ఆర్ట్స్ అకాడెమీ అధ్యక్షురాలు లయన్ లలితారావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డాన్స్ టీచర్లు, జయలక్ష్మి శ్రీనివాస్, పగిడి మర్రి శ్రీలజ, దాసరి కృష్ణప్రియ, శ్వేత గైక్వాడ్, టి.స్వాతి, పట్టపు గోపికృష్ణ నాయుడు, సుధా కామేశ్వరి వేమూరి, ఎన్.ఛాయాచంద్రిక, మ్యూజిక్ టీచర్లు, శ్రీవిద్య భాస్కరబట్ల, భాస్కరభట్ల హనుమంత్ ప్రసాద్, సుధాకర్ కమల తాడూరి, కే.సెల్ భువనేశ్వరి, కావూరి నాగజ్యోతి, కొండపల్లి నవ్య, చీఫ్ గెస్ట్ కోలేటి దామోదర్ గుప్తా, హార్మని గెస్ట్ అడ్లురి కాంతకుమారి, చక్కిళం సుధాకర్, శోభ దేశపాండే, స్పెషల్ ఇన్వైట్స్ లక్ష్మీ కిరణ్, జయతీర్థ తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి జన్మదిన వేడుకలకు బండి రమేష్ దూరం

**పారిశ్రామిక వాడ, కల్తీ కల్లు మృతులకు ఆత్మశాంతి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన బండి రమేష్**



**కూకట్ పల్లి, జులై 13 (ప్రజా జ్యోతి) :** సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటనలో, హైదర్ నగర్ లో కల్లు తాగి మృతి చెందిన బాధితులకు సంతాపసూచకంగా ఈసారి తన జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీ (మంగళవారం) తాను జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదని బండి రమేష్ ప్రకటించారు. ఇటీవల ఐ డి ఏ పాశమైలారం పారిశ్రామిక వాడలో సిగాచి పరిశ్రమలో భారీ రియాక్టర్ పేలిన సందర్భంగా జరిగిన పేలుడు ఘటనలో 52మంది, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ లో కల్లు తాగి 9 మంది మరణించిన నేపథ్యంలో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదన్నారు. ఆయా మృతులకుకుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు బండి రమేష్ తెలిపారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడుగా గోపాల్ ముదిరాజ్ నియామకం



**రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి)** బిసి సంక్షేమ సంఘం రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీని చెందిన గోపాల్ ముదిరాజ్ ను ఆదివారం ఒక కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమించారు. అనంతరం మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని అన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నించాలని కోరారు. నూతన అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీసీ లకోసం నిబద్ధతతో పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు విక్రమ్, శ్యామ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### మైలార్దేవుపల్లి డివిషన్‌లో బిజెపి, కాంగ్రెస్ పార్టీ నుంచి 200 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరిక

### బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయి అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో మైలార్దేవుపల్లి డివిజన్లోని బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన దాదాపు 200 మంది నాయకులు కార్యకర్తలు ఆదివారం మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చాయని అందులో ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నాం న్నారు ఇదంతా ప్రజలు గమనిస్తూ ఉంటారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదు అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను గ్రామ గ్రామాలకు తీసుకెళ్లి ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ అధ్యక్షుడు రఘు యాదవ్, నాయకులు సూర్యం, రాము యాదవ్, గుమ్మడి కుమార్, రాజు, ఈశ్వర్, వెంకటేష్, జగదీష్, భగవాన్దాస్, జగన్, శీను, అశోక్ కుమార్, సందీప్, సునీల్, అరుణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయం మెయిన్ రోడ్డులో కారులో మంటలు

### అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే కారు దిగడంతో తప్పిన ప్రమాదం

### కారులో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది



**రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి)** నడుస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి కారు దగ్ధమైన ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం శ్రీనివాస్ చౌదరి అనే వ్యక్తి తన వోల్వో కారులో హైదరాబాద్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వచ్చేందుకు వస్తుండగా ఏర్పాటు ప్రధాన రహదారిలో రాగానే ఒక్కసారిగా కారులో వంటలు చేరేగాయి వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ శ్రీనివాస్ చౌదరి కారు దిగడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే కారులో చెలరేగిన మంటలను ఆర్పి వేసి కారు అక్కడ నుండి పోలీస్ స్టేషన్కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు తెలిపారు. కారులో జరిగిన అగ్నిప్రమాదం వల్ల ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

## విజయవంతంగా ఆదివారం జ్ఞానమాల 136 వారాలు పూర్తి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 13 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ పాత హైవే రోడ్డు ప్రక్కన గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుడు, టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగే విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం జ్ఞానమాల అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం రోజుతో ప్రతి ఆదివారం జ్ఞానమాల అనే కార్యక్రమం 136 వారాలు పూర్తిచేసుకుని విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టియుఎఫ్ అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి విచ్చేయగా ,ఆన్మగల్ బస్తి కమిటీ సభ్యులు గంగని లక్ష్మయ్య, పుడిగిల నరసింహ, గంగని కిషన్, గురిగే శ్రీశైలం కుర్మా, బోడ విజయ్ కుమార్, జెనిగే గిరి తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయనగర్ పోచమ్మ తల్లి దేవాలయ కమిటీ అధ్యక్షునిగా శిరందాసు నరేందర్



**రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ పోచమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని కమిటీ నూతన అధ్యక్షుడు శిరందాసు నరేందర్ తెలిపారు. ఆదివారం ఆయన కమిటీ అధ్యక్షునిగా నియమితులు అయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కాలనీ ప్రజలను అందరినీ కలుపుకొని పని చేయడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఆలయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తన వంతుగా చర్యలు తీసుకుంటానన్నారు. కనీస మౌలిక సదుపాయలను కల్పించేలా చొరవ చూపుతానని వెల్లడించారు. శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ ముఖ్య సలహాదారులుగా ఏర్వ సత్యనారాయణ, గద్దె కృష్ణ, పగడి ముగ్రి సూర్యనారాయణ, వీడెం వీడెం రమేష్, పగిడిమగ్రి వాసు, మునగపాటి విష్ణు, గద్దె యాదగిరి, కోట జగదీష్, వర్కల చందు, అధ్యక్షుడిగా శిరందాస్ నరేందర్, ఉపాధ్యక్షులుగా మామిడి శెట్టి శ్రీనివాస్,

యాదగిరి భాస్కర్, భూసం భానుచందర్, ప్రధాన కార్యదర్శి కోట పవన్, సహాయ కార్యదర్శి ఉడుత సురేష్, గుత్తి మల్లేష్, కోశధికారి కోట శ్యామ్, కార్యవర్గ సభ్యులు కైరం కొండ శంకర్, శిరందాసు ప్రభాకర్, అరుణ్ రెడ్డి, ఏర్వ మహేష్, ఆర్ నవీన్, బోనకుర్తి రాము, విజయ్ యాదవ్, శశిరాజ్, ముసం నరేష్, రాజు తదితరులను ఎన్నుకున్నారు.

## కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి



**తిరుమలగిరి జులై13 (ప్రజాజ్యోతి)** ఓల్డ్ బోయినిపల్లి 119డివిజన్ లోని సిండికేట్ బ్యాంక్ కాలనీ,సాయి పద్మజ అవెన్యూ అపార్ట్మెంట్ వాసులు తమ కాలనీలో తీవ్ర సమస్యలు ఉన్నాయని బిజెపి నాయకులు ఏనుగు తిరుపతికి వివరించారు.బస్తివాసుల పిలుపుమేరకు ఆయన బస్తికి వెళ్లి ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్,అధ్వాన్నంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ,దుర్గంధ భరితంగా మారిన రోడ్ లు,వెలగని స్ట్రీట్ లైట్ లను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కాలనీవాసుల సమస్య పరిష్కరించాలని సూచించారు. అనేక సంవత్సరాలుగా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యాయని దశలవారిగా డివిజన్లోని కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు.కాలనీలలో ప్రజలకు మాలిక సదుపాయాల ఏర్పాటుకై ఎంపి నిధుల ద్వారా పూర్తి చేసేందుకు పనిచేస్తామని తెలిపారు.ఆయన వెంట అంజన్న,రమేష్,అరుణ్,హర్జీత్ సింగ్,పలువురు కాలనీవాసులు ఉన్నారు

## ఆషాడమాసం సందర్భంగా ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు.



**తిరుమలగిరి జూలై 13 (ప్రజా జ్యోతి)** ఆషాఢ బోనాల సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజక వర్గంలోని మోండా డివిజన్ లో గల డొక్కాలమ్మ తల్లి,గాలి పోచమ్మ తల్లి,కుమ్మరిగూడ ముత్యాలమ్మ తల్లి,సెకండ్ బజార్ ముత్యాలమ్మ తల్లి,పీనుగుల మల్లన్న టెంపుల్,రెజిమెంటల్ బజార్ గండి మైసమ్మ,జోలేశ్వరి టెంపుల్,తుల్కంతమ్మ తల్లి తదితర ఆలయాలలో ఆదివారం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్బంగా ఆయా ఆలయాల వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక అని,మహిళలందరు అమ్మవార్లకు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారని,భావితరాలు కూడా ఇదే సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం బోనాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని,దేవాలయాలకు ఆర్థికసహాయం అందచేసి బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించుకునేందుకు సహకరిసు_ందని,అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరు సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## గోపనపల్లిలో ప్రభుత్వ స్థలాలలో
# అక్రమ నిర్మాణాలని అరికట్టాలి

### రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వసూళ్లు అధికారులు మౌనంగా, ప్రజల ప్రాణాలు ప్రమాదంలో!

**శేరిలింగంపల్లి, జూలై 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపనపల్లి సర్వే నం.124లో గల ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్, సోఫా కాలనీల్లో, ప్రభుత్వానికి చెందిన భూములపై అనుమతులు లేకుండానే భారీ అంతస్థుల భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ఎలాంటి అనుమతులు లేని ఈ నిర్మాణాలు, రెవెన్యూశాఖ అధికారుల సహకారంతో కాంక్రీట్ జనరల్ గా మారుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం అంటే నగరంలో జరుగుతున్న నిర్మాణాలకు తగిన అనుమతులు ఇస్తూ ప్రభుత్వ ఆదాయానికి ఆదాయాన్ని సమకూర్చే శాఖలో ఇది ఒకటి. కానీ రాను రాను టౌన్ ప్లానింగ్ శాఖ రెవెన్యూ శాఖ పనితీరు మసకబారుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం టౌన్ ప్లానింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు అడ్డుపడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.ఈ నిర్మాణాల వెనుక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పాత్ర కీలకంగా ఉంది అని ప్రజలు కచ్చితంగా చెబుతున్నారు.

ప్రతి భవన నిర్మాణం కోసం లక్షల్లో వసూలు చేస్తున్నట్లు నిఖార్సైన సమాచారం ఉంది.ఆర్.టి.ఐ ఆధారంగా చూసినా ఈ భూములు ప్రభుత్వానికి చెందినవే. అయినా రాజేంద్రనగర్ ఆర్డీఓ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కూడా ఇప్పటివరకు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఎక్కడ చట్టం ఉల్లంఘణ జరుగుతోందో తెలుసు, ఆధారాలు ఉన్నా... చర్యలే లేకపోతే ఇక పాలన ఎందుకు? అధికారులు ఎందుకు? వారు చూసి బేరా సారాలు మాట్లాడి వాళ్ళ జేబులు నింపుకోవడానికా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.స్థానిక నేతల అండ తండాలతో నే జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీ



స్థాయిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వెనుక స్థానిక రాజకీయ మద్దతు ఉన్నట్టు అనేక వర్గాలు పేర్కొంటున్నాయి.ఒకవైపు అధికారుల మౌనం, మరోవైపు నాయకుల అండ దండ ఇద్దరి మధ్య ప్రజల నలిగిపోతున్నారు.

గోపనపల్లి సర్వే 124లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకొని ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యతను నెరవేరుస్తూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై వెంటనే విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. జిహెచ్ఎంసిలో రెవెన్యూ శాఖలో అక్రమాలు చేయడంలో సిబ్బంది అధికారులు ఒకరిని మించి ఒకరు ముందు వరుసలో వెళ్తున్నారు. వీళ్లకు ఉద్యోగం కంటే నెలకు వచ్చే అక్రమ సంపాదన అధికమంటే అతియో శక్తి కాదేమో! ప్రభుత్వ నిబంధనలు బేకతరు చేస్తూ ప్రభుత్వం భూములలో ఆక్రమణదారులు ఇష్టము వచ్చినట్లు ఆరు ఏడాంతస్తులు నిర్మిస్తున్న రెవెన్యూ



అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు అటువైపు చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే అక్రమ నిర్మాణాలు సహించేది లేదనిప్రభుత్వం స్వయంగా వెల్లడించిన అధికారులకు మాత్రం చీమకుట్టినట్లయినా లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రెవెన్యూ శాఖ జిహెచ్ఎంసి అధికారులు సమన్వయంతో ప్రభుత్వ భూములను పరిశీలించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పోచమ్మ తల్లికి బోనం సమర్పించిన యువతులు



**షాబాద్ జులై 13(ప్రజా జ్యోతి)** పోచమ్మ తల్లికి బోనం సమర్పించిన బీ సీ సేన జిల్లేడు చౌద్దరిగూడ మండల అధ్యక్షులు జయశ్రీకాంత్ కుంటుంభ సభ్యులు

## ఆర్ కృష్ణన్న చిత్రపటానికి
# షాబాద్ మండల బిసి సేన నేతలు

**షాబాద్ జులై 13(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల బీసీ సేన అధ్యక్షులు దయాకర్ చారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆర్ కృష్ణన్న చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉండడానికి కారణం చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించకపోవడమే అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% స్థానిక సంస్థలలో రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేశారు ఇది కేవలం కృష్ణన్న గారి సంకల్ప బలం వల్లనే సాధ్యమైంది అన్నారు ముందు ముందు చట్టసభలలో కూడా బీసీలకు రిజర్వేషన్ వర్తింప చేయాలన్నారు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మన బీసీలే ఉండాలి దానికి కూడా రాబోవు రోజుల్లో మనం అందరం ఇలాగే ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్ షాబాద్ మండల ఉపాధ్యక్షులు



వీరంపల్లి బాలరాజ్ షాబాద్ మండల యువజన విభాగం అధ్యక్షులు అజయ్ కుమార చందనవెల్లి గ్రామ అధ్యక్షులు చాకలి శ్రీశైలం దామర్లపల్లి యువజన అధ్యక్షులు బోకుల మల్లేష్ మధు ముదిరాజ్ జట్ట సుభాన్ నాయకులు విట్టల్ శ్రీనివాస్ కామ నారాయణ శ్రీశైలం మరియు బీసీ సేననాయకులు ఉన్నారు

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం



## ఎమ్మెల్యే కాలే యాదయ్య

### హాజరైన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**షాబాద్ జులై13(ప్రజాజ్యోతి)** షాబాద్ మండల కేంద్రంలోని పి ఆర్ ఆర్ ఎం స్టేడియంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఎస్ పి ఎల్ సీజన్ 3 విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే.శివసేన రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున అప్పాజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలంటే క్రీడలతోనే సాధ్యపడుతుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే యువకులు క్రీడలలో పాల్గొనాలని, క్రీడలతోనే మానసిక,శారీరక శక్తి పెరిగి దృఢంగా అవుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కొరకు ప్రత్యేక పాలసీని తీసుకొచ్చిందని తెలిపారు. ఆగస్టు నెలలో సీఎం కప్పు ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్రీడల కోసం రాష్ట్ర ప్రభుత్వం 850 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి 2.5 కోట్ల నుండి 3 కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో నుండి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విజేతగా నిలిచిన కేకేఆర్ జట్టుకు ట్రోఫీతోపాటు, లక్ష రూపాయల నగదు బహుమతిని అందజేశారు. రన్నర్ అప్ గా ఢిల్లీ జట్టు నిలిచింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి షాబాద్ దర్శన్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పెంటారెడ్డి, మాజీ ఎంపిటిసిలు గుండాల అశోక్, కుమ్మరి చెన్నయ్య, నాయకులు తమ్మలి రవీందర్, దండు రాహుల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి

## పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, జులై 13,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో కాసు బాగ్ రైతులు నిర్వహించినటువంటి ఆది పోచమ్మ తల్లి బోనాల ఉత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై గ్రామస్తులు రైతులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





అనంతరం కార్పొరేషన్ లోని మల్లికార్జున నగర్ లో నిర్వహించినటువంటి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఆ శక్తి స్వరూపిణి కరుణాకటాక్షం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ప్రసరించాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మంత్రి మహేష్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, మర్రి ప్రభాకర్ రెడ్డి,

శశిధర్ రావు, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, పోరెడ్డి నితిన్ రెడ్డి, సామ నిషికాంత్ రెడ్డి, మనీష్ ముదిరాజ్, జెడి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఆర్కల కాశినాథ్ రెడ్డి



**మహేశ్వరం, జులై 13,(ప్రజా జ్యోతి)** నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గా నియమితులైన ఆర్కల కాశినాథ్ రెడ్డి ఆదివారం నాడు మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం జిల్లెలగూడ నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేసిన సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పోరెడ్డి భాస్కర్ రెడ్డి,బొక్క రాజేందర్ రెడ్డి, జిల్లెల దామోదర్ రెడ్డి,ఆర్కల కామేష్ రెడ్డి, సప్పిడి జంగా రెడ్డి , జెనిగె జంగయ్య యాదవ్,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దల కృష్ణ ,పోరెడ్డి సుధాకర్ రెడ్డి,సిద్ధల మహేష్,పోరెడ్డి సురేందర్ రెడ్డి,పోరెడ్డి జంగా రెడ్డి,సప్పిడి శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బోనాల మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, జులై 13, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని మంఖల్ గ్రామం బోనాల పండుగ సందర్భంగా మంఖల్ శ్రీ మహంకాళి అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శివగల్ల యాదయ్య, భాస్కర్ రెడ్డి,శ్రీకర్ గౌడ్,రాజు నాయక్ ,మహేష్, కప్పల రాజు, సల్మాన్ రాజు, దేవేందర్, జై సూర్య, బాట రాజు తదితరులు పాల్గొన్నారు



# జయప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా సముద్రాల సుధాకర్ ఘనవిజయం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 13 (ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని జయప్రకాష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో సముద్రాల సుధాకర్, షేక్ లాల్ మహమ్మద్, షేక్ చిన్న జహంగీర్ బరిలో నిలవగా కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగింది. జయప్రకాష్ నగర్ కాలనీలో మొత్తం 253 ఓట్లు ఉండగా అందులో 245 మంది కాలనీవాసులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఇందులో అత్యధికంగా సముద్రాల సుధాకర్ కు111 ఓట్లు రాగా, ద్వితీయ స్థానంలో 93 ఓట్లతో లాల్ మహమ్మద్ నిలువగా, 41 ఓట్లతో చిన్న జహంగీర్ చివరి స్థానంలో నిలిచారు. అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సముద్రాల సుధాకర్ ను జయ ప్రకాష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సముద్రాల. సుధాకర్ మాట్లాడుతూ ఈ విజయం తన కాలనీవాసుల విజయమని, తన విజయానికి కృషి చేసిన కాలనీవాసులకు ఆత్మీయ బంధుమిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కాలనీవాసులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అందరిని సమన్వయం చేసుకుంటూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రాజీవ్ గృహకల్ప నుండి హయత్ నగర్ వరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని బస్సు సౌకర్యం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కాలనీలో వీధి దీపాల ఏర్పాటుతో పాటు, కాలనీ ప్రవేశద్వారం ఏర్పాటు, మంచినీరు, డ్రైనేజీ సమస్య పరిష్కారం, సీసీ కెమెరాల ఏర్పాటు కు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన కాలనీవాసుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీ అభివృద్ధి కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

## వినాయక హిల్స్ ఫేస్ 1 కాలనీలో పర్యటించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**మహేశ్వరం, జులై 13, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ వినాయక హిల్స్ ఫేస్ 1 కాలనీలో ఉన్న డ్రైనేజీ మరియు స్ట్రీట్ లైట్ సమస్యలను తెలుసుకొని తక్షణమే సమస్యలకు పరిష్కారాన్ని చూపుతానని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాలనీ కార్యవర్గ సభ్యులు రాంజీ నాయక్, వెంకటేష్ గౌడ్ యూత్ అధ్యక్షుడు వినోద్ నాయక్, రామ్ రెడ్డి, ,సందీప్ రెడ్డి నరసింహ తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అమీర్ పేట బోనాల ఉత్సవాల్లో పాల్గొని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, జులై 13, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా బీరప్పఅక్క మహంకాళి శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ యాదయ్య, శివ గంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,ఒగ్గు శంకర్,గల్ల శ్రీకాంత్, శ్రీను, బాలయ్య,ప్రసాద్, యాదగిరి ,జయంత్ తదితరులు పాల్గొన్నారు..



## బోనాల వేడుకల్లో పాల్గొన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నపు ప్రభు ముదిరాజ్



**రాజేంద్రనగర్, జూలై 13 (ప్రజా జ్యోతి)** ఆషాఢ మాసం బోనాల సందర్భంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాలగూడలో పోచమ్మ దేవాలయం వద్ద బోనాల వేడుకలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నపు ప్రభు ముదిరాజ్ దంపతులు. తెలంగాణ రాష్ట్రంలో బోనాలు పండగ అంటేనే ఎంతో పవిత్రమైన పండగ అన్నారు ఈ బోనాల పండుగలను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటు మహిళలు బోనాలు అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటూ ఉంటారన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా అమ్మవారు దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాల్లగూడ అధ్యక్షుడు బిక్షపతి, నాయకులు సాయికుమార్, కార్తీక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి

### యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నికలు



**చేవెళ్ల జూలై 13(ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతను రాజకీయంగా ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. రుణమాఫీ,రైతులకు రైతు భరోసా, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని గుర్తు చేశారు. చేవెళ్ల మండలంలోని ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను ఎన్నుకుంటామని కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతకు ప్రాధాన్యత ఇస్తామని, ఈ అవకాశాన్ని గ్రామీణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో

# పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జులై 13,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ, మంకాళ, ఇమామ్గూడ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించబడిన మహంకాళి అమ్మవారి బోనాల జాతరల్లో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. భక్తులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్థానికులతో మమేకమై సంబరాల్లో పాల్గొన్న ఆమె, తెలంగాణ సాంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.





# షాబాద్ శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్‌లో చోరీ

**షాబాద్ జులై 13 (ప్రజా జ్యోతి)** షాబాద్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్ లో శనివారం అర్ధరాత్రి దొంగలు పడిన ఘటన చోటుచేసుకుంది. షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్ షాప్ వెనుక భాగంలో ఉన్న గోడకు దొంగలు రంధ్రం కొట్టి అందులో నుండి (ఫ్రెండ్స్) లోకి ప్రవేశించి కౌంటర్లో ఉన్న 15,00 నగదు, 12 విస్కీ బాటిల్లు ఎత్తుకెళ్లారు. 24 బాటిలను ధ్వంసం చేశారని తెలిపారు.

వైన్స్ షాప్ యజమాని మామిడి విజయ్ పాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు.






# ఆషాడ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు

**శాఖాంభరి అవతారంలో అమ్మవారి దర్శనం.**

**తిరుమలగిరి జులై 13 (ప్రజా జ్యోతి)** న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ లోని శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం పుర ష్కరించుకొని శాఖంబరి దేవి విశేషాలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ వేడుకలకు కంటోన్మె ంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ కూరగాయలతో విశేషంగా అలకరించిన శాఖంబరి దేవికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు పురాణంలో కరువుకాటకాలు ఏర్పడినపుడు అమ్మవారు జీవరాశులన్నింటికి ఆహారం,



కూరగాయలు,జీవజలాలను తన శరీరం నుండి విడుదల చేసి కాపాడినందుకే ఆషాడ మాసంలో అమ్మవార్లను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శాఖంబరీగా కొలుస్తారని పురాణాల్లో పేర్కొన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు డి ఎం అశోక్ కుమార్,యాదయ్య,వరప్రసాద్,కొండల్ యాదవ్,పవన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాక్‌టెయిల్స్ కలెక్షన్‌ను విడుదల చేసిన టైటాన్




**హైదరాబాద్, జూలై 13 (ప్రజా జ్యోతి) :** తమ కీలక పంపిణీదారు కమల్ వాచ్ కంపెనీతో కలసి కాక్‌టెయిల్స్ కలెక్షన్ వాచ్‌లను తాజ్ డెక్కన్ హెూటల్లో టైటాన్ రాగ విడుదల చేసింది. నేటి మహిళలు తమదైన ముద్ర వేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన స్టేట్‌మెంట్ వాచ్‌ల ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఫ్యాషన్, సోదరభావాన్ని మిళితం చేసిన ప్రత్యేక కార్యక్రమాల ద్వారా థీమ్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్లు లక్ష్మీ రెడ్డి, తహెరా ప్రాణం పోశారు. స్టిర్ అప్ ద నైట్ ఇన్ స్టైల్ అంటూ అతిథులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టైటాన్ రాగ, మల్టీ బ్రాండ్ రిటైల్ నేషనల్ సేల్స్ హెడ్ రాహుల్ పాండే, హైదరాబాద్‌లో రాగ కీలక పంపిణీ భాగస్వామి అయిన కమల్ వాచ్ కంపెనీ డైరెక్టర్ రాజేందర్ తోట్ల పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై అగ్రవర్ణాల కుట్ర

**దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి**

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు రక్షణ కల్పించాలి**

**తీన్మార్ మల్లన్నపై దాడిని ఖండిస్తున్నాం : మల్లన్నకు బీసీలు అండగా ఉంటాం**

**బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, జూలై 13 (ప్రజా జ్యోతి) :**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అగ్రవర్ణాలు, జాగృతి నాయకులు, ఎమ్మెల్సీ కవిత అనుచరులు కూట్ర పూర్వకంగానే దాడి చేశారని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. తీన్మార్ మల్లన్నపై దాడిని అజయ్ కుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. తీన్మార్ మల్లన్నకు బీసీ సమాజం అండగా నిలబడుతుందన్నారు. తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో బీసీ నాయకులపై దాడులు చేస్తే అగ్రవర్ణ పార్టీలకు రాబోయే రోజుల్లో కనుమరుగైపోతాయని అన్నారు